క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



విలసవిల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్

ఉప్పలగుప్తం: సంక్షేమ పథకాలతో ఇంటింటికీ మేలు చేకూర్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బలపరిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని విలసవిల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గోకనవిల్లి గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రాపాక వరప్రసాద్, పినిపే విశ్వరూప్‌లకు మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కలిగిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో బళ్ల నాగసతీష్, కోలా ఏసు, ముషిణి లింగేశ్వరరావు, చప్పిడి నందేశ్వరరావు, నందుల సత్య, ముషిణి ధనలక్ష్మి, చప్పిడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలి



అమలాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి విశ్వరూప్ సతీమణి బేబీ మీనాక్షి

అమలాపురం టౌన్: పట్టణంలోని 5వ వార్డులో మంత్రి పినిపే విశ్వరూప్ సతీమణి బేబీ మీనాక్షి పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రి జగన్‌ను, మంత్రి విశ్వరూప్‌ను మళ్లీ గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి దేవరపల్లి గీత, పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొల్లాటి దుర్గాబాయి, కౌన్సిలర్ వాసర్ల లక్ష్మి, వంటిద్దు వెంకన్నాయుడు, సుంకర సుధ, కల్వకొలను ఉమ, కర్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి విశ్వరూప్ విజయానికి కృషి

అమలాపురం రూరల్: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ గెలుపునకు కృషి చేస్తామని రజక సంఘం నాయకులు బి.సత్యనారాయణ, సామంతకుర్తి చిరంజీవి, సుబ్రహ్మణేశ్వర దేవస్థానం డైరెక్టర్ కోరుమెల్లి అనంతరావు, సూర్యనారాయణ, ఈశ్వరరావు, చెయ్యేటి వెంకటేష్ తదితరులన్నారు. మంగళవారం భట్నవెల్లిలో మంత్రి విశ్వరూప్‌ను ఆయన నివాసంలో కలిసి మద్దతు తెలిపి సత్కరించారు.

బండారులంకలో ప్రచారం

అమలాపురం రూరల్: మండలంలోని బండారులంకలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరిరామ్‌గోపాల్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిశెట్టి శ్రీను, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

ముమ్మిడివరం: ప్రజలంతా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పుడమి తల్లిని సంరక్షించాలని మోకా గణపతిరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ప్రభాకరరావు సూచించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి సంబంధిత వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ జేవీవీ సత్యనారాయణ, సీహెచ్ చిన సత్యనారాయణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ముస్లింలు, క్రైస్తవుల సదస్సు

అమలాపురం టౌన్: నియోజకవర్గంలోని ముస్లింలు, క్రైస్తవుల సదస్సు స్థానిక గ్రాండ్ పార్కులో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు తెలిపారు. సదస్సుకు నియోజకవర్గంలోని ముస్లింలు, క్రైస్తవులంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

యానాం: స్థానిక ఆర్‌ఏఓ కార్యాలయంలో ఉద్యోగిగా సేవలందిస్తున్న గెద్దం పెద బాలయోగి(45) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన మృతికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పలు దళిత ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. దళిత నాయకులు కొల్లు నూకాంబరం, తిరుకోటి నాగేశ్వరరావు, సబ్బతి శ్రీనివాసరావు, గెద్దం వెంకట్రావు, పాము సత్యనారాయణ తదితరులు పెదబాలయోగి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సచివాలయాలు.. సేవా నిలయాలు..

- ప్రజలకు అందుబాటులో సకల సేవలు
- గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ప్రభుత్వం



కొమరగిరిపట్నంలో సచివాలయం భవనం

అల్లవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను పల్లె ముంగిటకు తీసుకొచ్చి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు బాటలు వేశారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో పూర్తి పారదర్శకంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. ప్రతి 2 వేల జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటుచేసి 11 మంది సచివాలయ ఉద్యోగులను నియమించి 572 పౌర సేవలను అందిస్తున్నారు. సచివాలయాల వల్ల అక్కడికక్కడే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుండడంతో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతుంది.

దేశానికే ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ

ప్రజలు గతంలో ప్రతి పనికి మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. దీనివల్ల సమయం, నగదు వృథా అయ్యేవి. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ స్థాయిలో ఏ అవసరం వచ్చినా సచివాలయంలోనే పౌర సేవలు పొందేలా ప్రతి గ్రామంలో రెండస్తుల పక్కా భవనాలు నిర్మించారు. అందులో ప్రజలకు అవసరమైన పౌర సేవలను అందిస్తూ సచివాలయాలను సేవా నిలయాలుగా మార్చేశారు. అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, చేదోడు, కాపు నేస్తం, నేతన్న నేస్తం, పింఛన్ కానుక, పంటల బీమా, వసతి దీవెన, విద్యా దీవెన, సున్నా వడ్డీ రాయితీ, వాహనమిత్ర, మత్స్యకార భరోసా తదితర పథకాలను అందిస్తున్నారు. ఇవి కాక పౌర సేవలు, జనన, మరణ పత్రాలు, భూ రికార్డుల జారీ, పేదలందరికీ ఇళ్లు, రేషన్ కార్డులో మార్పులు తదితర సేవలను అందిస్తున్నారు. దీనివల్ల గ్రామాల్లోనే ప్రజల పనులన్నీ పూర్తవుతున్నాయి. దీంతో సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. మరోవైపు సచివాలయ వ్యవస్థకు అనుసంధానంగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేసి గ్రామాల్లో ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ని, వార్డుల్లో ప్రతి 100 కుటుంబాలకు ఒక వలంటీర్‌ని నియమించారు. క్షేత్రస్థాయిలో వలంటీర్లు సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి నేరుగా పారదర్శకంగా పథకాలను వర్తింపజేస్తున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వచ్చి మరీ వృద్ధులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.

మా కుటుంబానికి రూ.2 లక్షలకు పైగా లబ్ధి



సచివాలయ వ్యవస్థ ఏర్పాటైన తర్వాత సున్నావడ్డీ రాయితీ, రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, పంటల బీమా పథకాల ద్వారా మా కుటుంబానికి రూ.2 లక్షలకు పైగా లబ్ధి కలిగింది. ప్రభుత్వం పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. సీఎం జగన్ అందించిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో మేలు చేకూర్చాయి.

– భైరిశెట్టి నాగేశ్వరరావు, దేవగుప్తం, అల్లవరం మండలం

పథకాలు సులువుగా అందుతున్నాయి



సచివాలయాలు వచ్చాక మాకు ప్రభుత్వ పథకాలు సులువుగా అందుతున్నాయి. పేదలందరికీ ఇళ్ల పథకంలో ఇళ్ల స్థలం, అమ్మ ఒడి, జగనన్న తోడు పథకాల ద్వారా లబ్ధి పొందాం. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన ఇంటి స్థలం కల ముఖ్యమంత్రి జగనన్న వల్ల సాకారమైంది. సీఎం జగన్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటాం.

– షేక్ లాల్ బీబీ, అల్లవరం

వ్యత్యాసాన్ని గమనించి ఓటేయండి



ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకాంత్

అమలాపురం టౌన్: గత ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్యనున్న వ్యత్యాసాన్ని గమనించి ప్రజలు రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. అమలాపురం పట్టణంలోని 17వ వార్డులో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌తో కలిసి డాక్టర్ శ్రీకాంత్ మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే చిరు వ్యాపారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇంటింటికీ లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ అన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, సూదా గణపతి, దొంగ చిన్నా, వేగిరాజు సాయిరాజు, ముంగర ప్రసాద్, ఖ్వాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బూత్ కమిటీలదే కీలకపాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్, చిత్రంలో పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి వరప్రసాదరావు, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు



సమావేశంలో పాల్గొన్న పార్టీ బూత్ కమిటీలు, గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు

- గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసికట్టుగా పనిచేయాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్

అమలాపురం టౌన్: పోలింగ్ ప్రక్రియలో పార్టీ పరంగా బూత్ కమిటీల పాత్రే ఎంతో కీలకమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ అన్నారు. మంగళవారం ఆయన అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావుతో కలిసి పట్టణ, రూరల్ మండలాల పార్టీ బూత్ కమిటీల కన్వీనర్లు, గృహ సారథులు, వార్డు, గ్రామ సచివాలయాల కన్వీనర్లతో స్థానిక యెండూరి కన్వెన్షన్ హాలులో ఎన్నికల సమయాత్తంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ పార్టీ విజయానికి బూత్ కమిటీలు, గృహ సారథులు, వార్డు, గ్రామ సచివాలయాల కన్వీనర్లు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల నిర్వహణలో పార్టీ బూత్ కమిటీల పాత్ర, గృహ సారథులు, గ్రామ సచివాలయాల కన్వీనర్లు పార్టీ తరఫున ఓటింగ్ శాతం ఎలా పెంచాలి అనే అంశాలపై పార్టీ సీనియర్ నేతలు అవగాహన కల్పించారు. పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి వరప్రసాదరావు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల విజయానికి కార్యాచరణ అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, మండల పరిషత్ అధ్యక్షురాలు కుడుపూడి భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, మున్సిపల్ వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నానిరాజు, పట్టణ, రూరల్ మండలాల పార్టీ అధ్యక్షులు సంసాని బులినాని, బొంతు గోవిందశెట్టి, మంత్రి విశ్వరూప్ తనయులు పినిపే కృష్ణారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు, సచివాలయాల కన్వీనర్లు ఈతకోట శ్రావణ్‌కుమార్, చొల్లంగి సుబ్బిరామ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



మురమళ్లలో వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతిస్తున్న పొన్నాడ వెంకట సతీష్‌కుమార్



పార్టీ కండువాలు వేసి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ

ఐ.పోలవరం: మండలం మురమళ్లలో కాట్రేనికోన మండలం మొల్లేటిమొగకు చెందిన మత్స్యకారులు ఓలేటి ఆదినారాయణ, కె.కన్నయ్య, పి.ధర్మారావు, డి.పేర్రాజు తదితరులు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పొన్నాడ వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ టీడీపీ, జనసేనలపై భ్రమలు తొలిగి ఆయా పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతుండటం మంచి పరిణామమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో పళ్లం ధర్మారావు, నల్లా నరసింహమూర్తి, నడింపల్లి సూరిబాబు, నేల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం టౌన్: పట్టణానికి చెందిన నరెడ్ల శంకర్, 17వ వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు నగభేరి రవి తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. డాక్టర్ శ్రీకాంత్ వారికి పార్టీ కండువాలు వేసి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దొమ్మేటి రాము, చిట్టూరి పెదబాబు, గొవ్వాల రాజేష్, యండమూరి గంగ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

అనాతవరంలో 150 మంది

ముమ్మిడివరం: మండలంలోని అనాతవరం పరిధిలోని శెట్టిపేట, వనచర్ల వారిపాలెం, సావరం గ్రామాలకు చెందిన 150 మంది వివిధ పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శంకరరావులు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం



మురమళ్లలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్



పితానివారిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పొన్నాడ సతీష్‌కుమార్, పితాని బాలకృష్ణ

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- మురమళ్లలో ఎన్నికల ప్రచారం

ఐ.పోలవరం: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇంటింటికీ మేలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ముమ్మిడివరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని మురమళ్లలో పితానివారిపాలెం, మెయిన్‌రోడ్, జేకే స్ట్రీట్, హైస్కూల్ రోడ్డు, శరభయ్య చెరువు, కొత్త మురమళ్ల, జగనన్న కాలనీ, పెద పేట, కొత్త కాలనీ, పోలవరం మెయిన్ రోడ్డు, అప్పన్న చెరువుగట్టు, మట్టపర్తివారిపాలెం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత మురమళ్ల మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో పేదల ఆర్థిక స్థితిగతులు మార్చారన్నారు. రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమం కొనసాగాలన్నా మళ్లీ సీఎంగా జగన్ రావాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా జగన్ పరిపాలన కొనసాగుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ, సర్పంచ్ కాశీ రాజుబాబు, దేవస్థాన చైర్మన్ పెన్మత్స వాసురాజు, మండల పార్టీ కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతి రాజు, ఢిల్లీ నారాయణ, పెయ్యల చిట్టిబాబు, నడింపల్లి గణపతి మూర్తి వర్మ, దంతులూరి రవివర్మ, జొన్నాడ అజయ్, వాసంశెట్టి రమేష్, రమణాతి దేవేంద్ర, కాశి బాలమునికుమారి, శీలం సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



ప్రచార రథం పైనుంచి ఓటర్లకు అభివాదం చేస్తున్న మంత్రి విశ్వరూప్ (చిత్రంలో ఎంపీ అనురాధ)

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- అల్లవరంలో ఎన్నికల ప్రచారం

అల్లవరం: పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని, తమ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర గ్రంథం లాంటిదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మంగళవారం ఆయన ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌తో కలిసి అల్లవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత అల్లవరం హైస్కూల్ సెంటర్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన మంత్రికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేస్తేనే సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఇంటింటికీ మేలు చేసిన వైఎస్సార్ సీపీని ఆదరించి గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రాపాక వరప్రసాదరావులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌ను జిల్లా యూత్ కార్యదర్శి దాసం రాంబాబు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, సర్పంచ్ బొమ్ము బాలవేణి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరికల శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, బీసీ సెల్ అధ్యక్షులు యల్లమిల్లి బోసు, మండల ప్రధానకార్యదర్శి వాసంశెట్టి నరసింహరావు, బొక్కా శ్రీను, తుట్టెపు బాబి, దేవరపల్లి నరేష్, గోసంగి వెంకటేశ్వరరావు, పితాని శేఖర్, కొనుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అల్లవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్

ఉద్యోగ విరమణ చేసినవారికి సత్కారం



లెక్చరర్ సత్యనారాయణరాజును సత్కరిస్తున్న డీఐఈవో సోమశేఖరరావు, ప్రిన్సిపాల్ కోటిలింగం తదితరులు

అమలాపురం టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉద్యోగ విరమణ చేసిన లెక్చరర్ గాదిరాజు వెంకట సత్యనాయణరాజు, రికార్డ్ అసిస్టెంట్ సన్నపు సూర్యనారాయణల వీడ్కోలు సభ కళాశాలలో మంగళవారం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కవల కోటిలింగం అధ్యక్షతన జరిగిన ఈ వీడ్కోలు సభకు డీఐఈవో వనుము సోమశేఖరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదవీ విరమణ అనేది ఉద్యోగానికే కాని ఉత్సాహానికి కాదన్నారు. 37 ఏళ్ల పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉద్యోగులుగా పనిచేసిన వారి సేవలను ప్రిన్సిపాల్ కోటిలింగం కొనియాడారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన లెక్చరర్ వెంకట సత్యనారాయణరాజు, రికార్డ్ అసిస్టెంట్ సూర్యనారాయణలను దుశ్శాలువాలతో సత్కరించారు. రాజోలు, మారేడుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ శాంతకుమారి, పి.కర్ణారావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ సిలబస్‌పై శిక్షణ ప్రారంభం



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు

యానాం: నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులకు ఐదు రోజుల పాటు జరిగే ఇన్‌సర్వీస్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రాంతీయ విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్‌ప్రవీణ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠ్య ప్రణాళికలో ప్రధాన అంశాలు, పాఠ్యాంశాలకు అనువైన వివిధ బోధనా పద్ధతులు, మూల్యాంకన విధానాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం తదితర అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉపాధ్యాయులంతా శిక్షణను సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏడీపీసీ కమిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణం నిలిపేయాలి

అమలాపురం రూరల్: అల్లవరం మండలంలో ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా సాగుతున్న చర్చి నిర్మాణాన్ని ఆపాలని కలెక్టరేట్‌లో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్‌దళ్ సభ్యులు ఫిర్యాదు చేశారు. నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీఓ, పంచాయతీ సెక్రటరీలను కలెక్టరేట్ అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర బజరంగ్‌దళ్ సహ కన్వీనర్ శిరంగు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం

యానాం: విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన ఆర్‌వీవీ సత్యనారాయణ సేవలు ప్రశంసనీయమైనవని ప్రిన్సిపాల్ డాక్టర్ వరుగు భాస్కర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయనిక శాస్త్ర అధ్యాపకుడిగా సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన సత్యనారాయణ సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సత్యనారాయణ, లక్ష్మి దంపతులను అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ శాంతికుమార్, పూర్వ విద్యార్థులు కె.శ్రీనివాస్, కామేశ్వరరావు, హెచ్ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ తీర్థం

తాళ్లరేవు: మండలంలోని సుంకరపాలెం గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. జాతర మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి అమ్మవారి పెద్దజాతరను డప్పుల వాయిద్యాలు, గరగ నృత్యాలతో జరిపారు. సర్పంచ్, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు టేకిమూడి నాగేశ్వరరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.